షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 358 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 358 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 28 December 2025 PAGES : 8 PRICE : 3/-


## పాక్ హెచ్చరికలను భారత్ తేలిగ్గా తీసుకోకూడదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 27)

కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. -మిగతా 2లో

## ఎన్టీఆర్ కు మేమిచ్చే నివాళి ఇదే: నారా భువనేశ్వరి

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ట్రస్ట్ సేవలందిస్తోందన్న భువనేశ్వరి

పేదలు, అనాథలకు ఉచిత విద్య, మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

తన తండ్రి దివంగత ఎన్టీ రామారావు స్ఫూర్తితో, ఆయన చూపిన బాటలోనే ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే ఎన్టీఆర్ సిద్ధాంతానికి అనుగుణంగానే ట్రస్ట్ పనిచేస్తోందని ఆమె స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గండిపేటలో జరిగిన ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు సమాజంలోని పేద వర్గాలకు అండగా నిలవడమే -మిగతా 2లో

## రాజకీయాలు అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు

**హోం మంత్రి అనిత**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని మంత్రి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, -మిగతా 2లో

# జంతుబలితో భయభ్రాంతులకు గురిచేస్తారా?



రౌడీలు, రాజకీయ నేరస్తులను ఉపేక్షించం

రాష్ట్ర బహిష్కరణ చేశానని గుర్తుంచుకోండి

తిరుపతి డీపీవో ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఎస్పీ సుబ్బరాయుడు 'గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఇప్పటికీ అశాంతి ఉంది. వైకాపా శ్రేణులు ఇంకా రౌడీయిజం చేయాలని ఆలోచిస్తున్నాయి. పోస్టర్లు పెట్టి వారి నాయకుడి పుట్టినరోజు చేసుకోవచ్చు. జంతు బలి చేసి పోస్టర్లపై రక్తం చల్లడమేంటి? సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తారా?' అని వైకాపా నాయకులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్య రప్పా రప్పా అంటున్నారు.. అదేంటో తనకు అర్థం కావట్లేదన్నారు. చట్టపరిధిలో ఎలాంటి కార్యక్రమాలు చేసుకున్నా అభ్యంతరం లేదని, రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తామంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి తిరుపతిలో నూతన పోలీసు కార్యాలయాన్ని సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. గౌరవవందనం స్వీకరించి సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాన్ని రాసిన తర్వాత పోలీసులను ఉద్దేశించి మాట్లాడారు.

**తిరుమలను అపవిత్రం చేసి.. మనోభావాలు దెబ్బతీశారు :** 'వైకాపా హయాంలో 2019-24 మధ్య చాలా సమస్యలు తలెత్తాయి. తిరుమలనూ అపవిత్రం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. వేంకటేశ్వరస్వామి విషయంలో ఎవరైనా తప్పు చేస్తే ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. తిరుపతి, తిరుమలలో ఏ చిన్న అలజడి చోటుచేసుకున్నా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. తిరుపతిని నేరాలు లేని ప్రశాంతనగరంగా తీర్చిదిద్దాలి. పది రోజులపాటు జరిగే వైకుంఠ ఏకాదశి సందర్భంగా రద్దీ ఎక్కువగా ఉంటున్నందున పోలీసులు, తితిదే అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎక్కడ చిన్న ఇబ్బంది తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటా. సాంకేతికత వినియోగించి రౌడీషీటర్లపై నిఘా ఉంచండి. ఇన్‌విజిబుల్ పోలీసు, విజిబుల్ పోలీసింగ్ ఉండాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు -మిగతా 2లో

## లింక్ డాక్యుమెంట్లు లేకుండానే అమరావతి రైతులకు రుణాలు: పెమ్మసాని



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు 30 ఏళ్లపాటు లింక్ డాక్యుమెంట్‌లు అడగకుండా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి సీఆర్‌డీఏ ఇచ్చే డాక్యుమెంట్ ఆధారంగానే రుణాలు ఇచ్చేందుకు సమ్మతించారని పేర్కొన్నారు. రాజధాని రైతుల సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్రశేఖర్, -మిగతా 2లో

## 'ఈసారి జగన్‌కు ప్రతిపక్ష హోదా అనుమానమే'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

జగన్‌మోహన్‌రెడ్డి తీరులో మార్పొస్తే ప్రతిపక్ష హోదా వస్తుందనుకున్నానని, కానీ రప్పారప్పా చూస్తుంటే ఈసారి కూడా అది అనుమానమేనని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు వ్యాఖ్యానించారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెద అమిరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. '2020 నుంచి (జగన్) నాపై బురద జల్లుతూనే ఉన్నారు. ఆయనపై పోరాటం ఎవరినీ అడిగి మొదలు పెట్టలేదు, ఒంటరి పోరాటం చేశాను. చంపాలని చూసినా పోరాడాను. -మిగతా 2లో

## టీబీఎం తొలగింపుపై కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు

వెలిగొండ పనులపై మంత్రి రామానాయుడి సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 27)

వెలిగొండ రెండో టన్నెల్‌లో చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)ను బయటకు తీసుకువస్తామని, ఇందుకు సంబంధించి ఏర్పాటైన కమిటీ తన నివేదికను సమర్పించిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఫీడర్ కాలువ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టి సీజన్ ముగిసేలోగా పూర్తి చేయాలన్నారు. ఆయన శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. '2026 జూన్ నాటికి వెలిగొండ నుంచి నీరు అందించడమే లక్ష్యం. అందుకు అనుగుణంగా టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి. రెండో టన్నెల్‌లో 7 కి.మీ మేర లైనింగ్ పనులు చేయాలి. ఇప్పటికే 3.2 కి.మీ పూర్తయ్యాయి. మిగిలిన లైనింగ్ 2026 జూన్ నాటికి పూర్తి చేయాలి' అని మంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం నాలుగు గ్యాంట్రీ క్రేన్‌లతో పనులు జరుగుతున్నాయని, మరో గ్యాంట్రీ క్రేన్ కూడా అందుబాటులోకి తీసుకువస్తే నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తవుతాయని అధికారులు మంత్రి చెప్పారు. ఈ సమీక్షలో జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, ప్రాజెక్టు సీఈ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'హెచ్-1బీ' అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లాం: భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 27)

హెచ్-1బీ వీసా ల జారీలో జాప్యం, అపాయింట్‌మెంట్‌ల రద్దు వంటి అంశాలపై భారత్ స్పందించింది. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. -మిగతా 2లో

## త్వరలో వ్యవస్థీకృత నేరాల పనిపడతాం: షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 27)

వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన వివరాల సంకలనంతోపాటు దోపిడీకి గురైన, పోగొట్టుకున్న, తిరిగి లభ్యమైన ఆయుధాల డేటాబేస్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం విడుదల చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) నిర్వహించిన ఒక కార్యక్రమంలో విడుదల చేసిన ఈ వివరాలు దేశంలోని పోలీసు బలగాలకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. రానున్న రోజుల్లో వ్యవస్థీకృత నేరాలపై సంపూర్ణ దాడి చేపట్టబోతున్నామని అమిత్ షా అన్నారు. ఎన్ఐఏ ఏర్పాటు చేసిన ఉగ్రవాద వ్యతిరేక సదస్సు-2025లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నేర విచారణ మాన్యువల్‌ను కూడా విడుదల చేశారు. వ్యవస్థీకృత నేరగాళ్లకు ఉగ్రవాదులకు మధ్య సంబంధం ఉందని షా నొక్కిచెప్పారు. దేశ వ్యాప్తంగా ఏకరూప ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని స్థాయుల్లో ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు సత్వరం స్పందించే బలమైన ఉగ్రవాద వ్యతిరేక గ్రిడ్ ఏర్పాటు కావాలని ఆయన అన్నారు. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో 40 కిలల పేలుడు పదార్థాలు వాడినట్లు అమిత్ షా వెల్లడించారు. ఈ కేసులో జమ్మూ కశ్మీర్ పోలీసుల అద్భుతమైన దర్యాప్తు జరిపారని, పేలుడుకు ముందే మూడు టన్నుల పదార్థాలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. దిల్లీ ఘటనకు ముందే కుట్రలో పాల్గొన్న వారందర్నీ అరెస్టు చేశారన్నారు.

## పీజీఆర్ఎస్ ద్వారా సర్టిఫికేట్ సమస్యకు పరిష్కారం




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 27)

బాపట్ల జిల్లా రేపల్లె మండలం అరవపల్లి గ్రామానికి చెందిన వై సురేంద్రకు సంబంధించిన సర్టిఫికేట్ సమస్యకు ప్రజా గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా పరిష్కారం లభించింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద లోన్ పొందేందుకు అవసరమైన పాపులేషన్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియలో సమస్యలు తలెత్తడంతో ఆయన పీజీఆర్ఎస్‌లో అర్జీ సమర్పించారు. ఈ అర్జీ పై స్పందించిన రేపల్లె తహసీల్దార్ అర్జీదారునితో మాట్లాడి సమస్యను వివరంగా తెలుసుకుని, సంబంధిత వివరాలతో నివేదిక సిద్ధం చేశారు. అనంతరం అర్హతను పరిశీలించి పాపులేషన్ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. దీంతో వై సురేంద్ర గారికి ఎదురైన సర్టిఫికేట్ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించింది. ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో పీజీఆర్ఎస్ వ్యవస్థ ఎంతో ప్రభావవంతంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ పోటీలకు కొండలరావు, రమేష్ ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 27)

మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు పీవీ రత్నం, రమణయ్యలు తెలియజేశారు. రెడ్డిపాలెం (పెద్దపట్టపుపాలెం) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దన్యాసి కొండలరావు, భీమవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుల రమేష్ ఈ నెల 25,26 తేదీల్లో నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కందుకూరు డివిజన్ విన్నర్స్ టీం అయిన ఉలవ పాడు మండల జట్టులో ప్రతిభ కనపరిచి నెల్లూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు వచ్చే నెలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికవడం పట్ల కందుకూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

## జంతుబలితో భయభ్రాంతులకు గురిచేస్తారా?

పోలీసులకు దిశానిర్దేశం చేశారు.

**సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టులు**

'రాయలసీమలో ముఠాకక్షలు అణచివేశా. తెదేపా నాయకుల ప్రమేయం ఉంటే వారినీ జైళ్లకు పంపా. రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేశానని గుర్తుంచుకోండి. దొంగతనం, నేరాలు చేసే వ్యక్తులు పట్టుబడతారని గుర్తుంచుకోవాలి. నేరస్థుల కంటే పోలీసులు సమర్థంగా వ్యవహరించాలి. అప్పుడే వారికి అడ్డుకట్ట పడుతుంది. గుంటూరులో వారి వాహనం కిందే ఒక మనిషిని తొక్కి.. అంబులెన్స్‌లో తీసుకెళ్లి పోలీసులే చంపేశారని మృతుడి కుటుంబసభ్యులతో చెప్పించారు. ఇలాంటి కార్యక్రమాలు చేసి ఇది అసమర్థ ప్రభుత్వమని చెబితే ఊరుకోం. సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికీ వైకాపా శ్రేణులు నీచంగా, అసభ్యంగా పోస్టులు పెడుతున్నాయి. హత్యలు, అసాంఘిక కార్యక్రమాలు చేస్తే వదిలిపెట్టవద్దని పోలీసులకు స్పష్టంగా చెప్పా. అలాంటి నాయకులను నేను ప్రోత్సహించను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**నేనూ తిరుపతిలోనే పుట్టి పెరిగా**

'కూటమి వచ్చాక దేవాలయాల్లో దొంగతనాలు, దాడులు తగ్గాయి. పోలీసులు గట్టిగా ఉన్నారని తెలిస్తే నేరస్తులు దారిలోకి వస్తారు. నోరు పారేసుకుంటాం.. ఇష్టారాజ్యంగా ఉంటాం.. రౌడీయిజం చేస్తామంటే ప్రభుత్వం గట్టిగా ఉంటుంది. నేనూ తిరుపతిలోనే పుట్టి పెరిగా. ప్రతి వీధీ, సందూ తెలుసు' అని హెచ్చరించారు.

**'నో హెల్మెట్- నో పెట్రోల్' అభినందనీయం**

'తిరుపతి పోలీసులు గంజాయి, మాదకద్రవ్యాల ముఠాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. 179 మందిని జైలుకు పంపారు. నో హెల్మెట్- నో పెట్రోల్ కార్యక్రమం అభినందనీయం. తుడా సహకారంతో నూతన పోలీసు కార్యాలయంలో పచ్చదనం పెంపొందిస్తున్న కలెక్టర్, ఎస్పీలకు ప్రశంసలు' అని చంద్రబాబు అన్నారు. ఇటీవల మరణించిన తెదేపా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ తండ్రి, తితిదే పాలకమండలి మాజీ సభ్యుడు ఎన్టీఆర్ రాజు నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

**డీజీపీ కార్యాలయం తర్వాత ఇదే పెద్దది: హోంమంత్రి అనిత**

డీజీపీ కార్యాలయం తర్వాత తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయమే పెద్దదని హోంమంత్రి అనిత సీఎంకు వివరించారు. మిగిలిన జిల్లాల్లోనూ కార్యాలయాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. గతంలో ఏ సమావేశమైనా ఎస్పీయూలో నిర్వహించేవాళ్లమని, ఇప్పుడు 30,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో డీపీవో అందుబాటులోకి రావడంతో ఈ ఇబ్బందులు తప్పాయని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు.

## 'హెచ్-1బీ' అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లాం: భారత్

**కెనడాదే బాధ్యత :** కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

## పాక్ హెచ్చరికలను భారత్ తేలిగ్గా తీసుకోకూడదు

ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

## రాజకీయాలు అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు

ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా? వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా?"అని అనిత మండిపడ్డారు.

## లింక్ డాక్యుమెంట్లు లేకుండానే అమరావతి రైతులకు రుణాలు: పెమ్మసాని

ఎమ్మెల్యే తాడికొండ శ్రవణ్‌కుమార్.. సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమై దాదాపు 3 గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని.. భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. భూ వివాదాలకు సంబంధించిన అంశాలను త్వరలోనే ఓ కొలిక్కి తీసుకొస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో అమరావతి ప్రాంతానికి చెందిన దాదాపు 10వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జరీబు భూముల సమస్యపై సర్వే పూర్తి చేశామని, కమిటీ నివేదిక ఆధారంగా జరీబు రైతులకు న్యాయం చేస్తామన్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్‌కు 277 మంది నమోదు చేసుకోవాల్సి ఉందని, వారంతా త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అసైన్డ్ భూముల న్యాయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. (జరీబు అంటే బావినీటి కింద సాగుచేసే భూములు)

## 'ఈసారి జగన్‌కు ప్రతిపక్ష హోదా అనుమానమే'

నాపై మూడు కేసులున్నాయి కాబట్టి ఉపసభాపతి హోదా నుంచి తొలగించాలంటున్నారు.

ప్రస్తుత, అప్రస్తుత ప్రతిపక్ష నాయకుడిపై 11 కేసులున్నాయి. ఆయన గతంలో ముఖ్యమంత్రిగా ఎలా పని చేశారు? విద్యుత్తు ప్లాంటు విషయంలో నన్ను చాలా ఇబ్బందులకు గురిచేశారు. ఆర్థికంగా ఎంతో నష్టపోయాను. నేను గోల్డెన్ స్పూన్‌తో పుట్టాను. నా జీవన విధానంలో ఎప్పుడూ మార్పు లేదు. ఒకప్పుడు పంది మాంసాలు అమ్ముకోలేదు. రాజకీయాల్లో కన్నాలేసి సంపాదించుకోలేదు. ఇది ఎవరికి చెబుతున్నానో వారికి అర్థమవుతుంది. నేను పెట్టిన కేసులపై చర్యలు తీసుకుంటే పోలీసు, పరిపాలన వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది. ఆ విషయంలో ప్రభుత్వం న్యాయం చేస్తుందనే నమ్మకం నాకుంది' అని రఘురామ అన్నారు.

## ఎన్టీఆర్ కు మేమిచ్చే నివాళి ఇదే నారా భువనేశ్వరి

తమ లక్ష్యమని చెప్పారు. "పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నాం. హెల్త్ కేర్, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కుల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం" అని వివరించారు.అంతేకాకుండా, 'స్త్రీశక్తి' ద్వారా పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, 'ఎన్టీఆర్ సుజల' పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. పేదల జీవితాలను మెరుగుపరచడం, కుటుంబాలను ఆదుకోవడమే ఎన్టీఆర్‌కు తామిచ్చే నిజమైన నివాళి అని భువనేశ్వరి పేర్కొన్నారు. బాహ్య ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులు ఇక్కడి నుంచే సంసిద్ధులు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

**స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు!**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష్ణ వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హోస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యా సంస్థల యాన్యువల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం వేళ మద్యం విక్రయాల సమయాన్ని సవరించాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయి అనేది గత అనుభవాలు తెలియజేస్తున్నాయనీ, సమయం సవరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎల్బీజీ భవన్ లో శని వారం జరిగినది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఎస్ డి షమ్మీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ నూతన డిసెంబరు 30,31, జనవరి 1,న మద్యం షాపులను 7 గంటలకే మూసివేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపులు తెల్లవార్లు తీసి ఉంచడం వల్ల మద్యం అధికంగా సేవించి రోడ్లపై విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు దీని కారణంగా ప్రజలకు ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నారు యువత తాగిన మైకంలో దాడులు గొడవలకు పాల్పడటం మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం అఘాయిత్యాలకు పాల్పడటం జరుగుతుందని అన్నారు అవే కాకుండా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతా ఉన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతుందని వీధి వీధికి బడ్డీ కొట్టుల్లో సైతం మద్యం దొరుకుతుంది బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తూ ఉందని ప్రతి సంవత్సరం మద్యం వల్ల రెట్టింపు ఆదాయాన్ని పెంచుకునే దానికి ప్రభుత్వం చూడటం సిగ్గుచేటైన విషయమని అన్నారు ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అనేక అనేక మార్గాలు ఉన్నాయని వాటి మీద ప్రయత్నం చేయాలని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా పెరిగిపోతా ఉన్నాయని వీటివల్ల యువత వీటిని సేవించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీటిని పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు యన్ మాలతి, జి ఆదిలక్ష్మి, కె రాజేశ్వరి, బి రంగమ్మ, కే బుజ్జి, ఎస్కే మస్తానమ్మ, జి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## 29న జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్‌కు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోదకుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 27)

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీడీఓలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రభుత్వ వైద్య కళశాలలను ప్రభుత్వం పీపీపీ మోడ్‌లోనే నిర్వహిస్తుంది

రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

4

## జిల్లా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు భవనాల పరిశీలన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 27)**

చంద్రన్న మార్కాపురం జిల్లాలో మార్కాపురం పట్టణ, మండల పరిధిలో జిల్లా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, ఇంచార్జ్ ఆర్డీవో శివరామిరెడ్డి, తాసిల్దార్ చిరంజీవి, మార్కాపురం సిఐ సుబ్బారావులతో కలిసి శనివారం పలు ప్రభుత్వ భవనాలను, ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. జిల్లా ఏర్పాటు వల్ల జిల్లా కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రభుత్వ భవనాలను, ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.







## వెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)**

షణ్ముఖ వెలుగు దినపత్రిక యర్రగొండపాలెం నియోజకవర్గ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షణ్ముఖ వెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా ఇద్దరిని సమానంగా చూస్తు వార్త కథనాలు ఇస్తూ ప్రజల మనసు గెలిచిందన్నారు. పత్రిక పేరులోని వెలుగును ప్రజలకు కూడా చూపిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. రాబోయే రోజుల్లో షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెంది ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక మార్కాపురం ఆర్‌సి ఇన్‌ఛార్జి, సీనియర్ పాత్రికేయులు గుమ్మా అంకయ్య యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

4

## జిల్లాకు సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి

జిల్లాకు సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి
జిల్లా జలవనరుల శాఖ అధికారుల సమీక్షలో
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 27)**

ప్రకాశం జిల్లాకు నాగార్జున సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సాగర్ జలాల మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నుండి విడుదలవుతున్న జలాలు జిల్లాకు తగిన స్థాయిలో రాకపోవడానికి గల కారణాలను మంత్రి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. 57 టీఎంసీల సాగర్ జలాలు జిల్లాకు రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 34 టీఎంసీల నీరు వచ్చిందని, మరో 23 టీఎంసీల నీరు అందితేనే ఆయకట్టు చివరి ప్రాంతాలైన సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి నియోజకవర్గాలకు నీరు అందుతుందని తెలిపారు. అలాగే 85/3 మైలు పాయింట్ వద్ద నిరంతరం 2,700 క్యూసెక్కుల నీటిని నిల్వ చేసి విడుదల చేయాలని మంత్రికి సమస్యను తెలిపారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మంత్రి స్వామి ఫోన్ ద్వారా మాట్లాడారు. జిల్లాకు సకాలంలో నీటిని విడుదల చేసేందుకు సహకరించాలని కోరారు. అలాగే పల్నాడు ఎస్ఈ వెంకటరత్నం తోనూ మంత్రి ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేసేలా మంత్రి సూచనలు చేశారు. ఈ సందరరేగా నీటి పారుదలశాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు సమ్మర్ స్టోరేజీలు, ఇతర చెరువులను నీటితో నింపాలన్నారు. వరి, ఇతర పంటల సాగుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని డిఈలు, ఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.





## ఎరిక్షన్ బాబే యర్రగొండపాలెం బాస్

ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)**

గూడూరి ఎరిక్షన్‌బాబే యర్రగొండపాలెం బాస్ అని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, జోనల్ టీడీపీ అధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మంచౌదరి, నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ వివిధ కమిటీల సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. నాయకులతో విడివిడిగా మాట్లాడి ఉన్న సమస్యలు, పార్టీ పటిష్టతపై వారి నుండి అభిప్రాయాలు తీసుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఇంకా కమిటీలు ఏర్పాటు చేయాని చోట నూతన కమిటిలు త్వరలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బ్రహ్మం చౌదరి, ఎరిక్షన్ బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలతో (తరువాయి 4లో...)



## నేను ట్రెండ్ ఫాలో అవ్వను... ట్రెండ్ సెట్ చేస్తా....!!



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)**

నేను ట్రెండ్ ఫాలో అవ్వను..ట్రెండ్ సెట్ చేస్తా.. అని ఓ సినిమా డైలాగ్ గుర్తించిందో ఏమో మనవాడు ట్రెండ్‌కు తగినట్లు తన ట్రాక్టర్ బాడీ రూపురేఖలు మార్పులు చేసుకున్నాడు. ట్రాక్టర్ ఇంజన్‌కు జెసిపి బాడీ అమర్చి, వాటర్ ట్యాంకర్‌ను యధావిధంగా నడుపుతున్నాడు. శనివారం ఒంగోలులోని సౌత్ బైపాస్ రోడ్డులో కనిపించిన ఓ విచిత్ర దృశ్యాన్ని చూసి ఔరా అనాల్సిందే.. ఈ దృశ్యం షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్ తన కెమెరాలో ఇలా బంధించాడు....!


4

# ఎరిక్షన్ బాబే యర్రగొండపాలెం బాస్

పాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని వివరించారు. ఎక్కడ కూడా డబ్బుకు తావులేకుండా అన్ని గ్రామ పంచాయితీల్లో వందకు వంద శాతం టిడిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న చిన్న, చిన్న సమస్యలు, పదవులు, పోస్టులు పంపకాల విషయంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొంత మంది స్వార్థపరుల వల్ల ఏఎంసీ చైర్మన్ పదవి గురించి కోర్టులో వేశారని, దాని కోసం ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఎరిక్షన్ బాబుకు పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమంలో నాయకుడు, కార్యకర్త పార్టీ ఆదేశించిన నియమాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి, పోట్ల గోవిందు, మేకల వలరాజు, మాబు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సేవ్యా నాయక్, నాయకులు చేకూరి సుబ్బారావు, తోట మహేష్ నాయుడు, బివి సుబ్బారెడ్డి, మంత్రు నాయక్, పయ్యావుల ప్రసాద్, వేగినాటి శ్రీనివాస్, వెంకట కోటయ్య, మల్లికార్జునరావు, కేసనపల్లి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 27)
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు శుక్రవారం రాత్రి విడుదల చేసిన కోర్టు ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌నందు శిక్షణ పొందిన దేవిశెట్టి నరసింహారావు (రోల్ నంబర్ : 2512130074) జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన నరసింహారావుకు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్రరెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి,రాజశేఖర్, వెంకటేశ్వర నాయక్ అభినందనలు తెలిపారు.

## యుటిఎఫ్ ప్రకాశం జిల్లా 51వ కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)
యుటిఎఫ్ ప్రకాశం జిల్లా 51వ జిల్లా కౌన్సిల్ సమావేశం ఒంగోలులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరుగుతుందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. పై జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల అధికారులుగా సి .వి రమణ చిత్తూరు జిల్లా ఎన్. నవకోటేశ్వరరావు నెల్లూరు జిల్లా హాజరవుతారని, అదేవిధంగా ఎన్నికల పరిశీలకులుగా యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఓవి వీరారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యాయుల యొక్క సంక్షేమం కోసం సంఘం చేసిన కృషి మరియు ప్రభుత్వ పాఠశాల రంగాన్ని కాపాడుట కోసం సంఘం కృషిని భవిష్యత్తు కార్యాచరణ, మొదలగు అంశాలను చర్చిస్తారని, అనంతరం జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకుంటారని తెలిపారు. జిల్లాలోని 40మండలాల జిల్లా కౌన్సిలర్స్, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 5 మండలాలు కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఐదు మండలాలు మొత్తం 50 మండలాల జిల్లా కౌన్సిలర్లు, జిల్లా కార్యదర్శి లు,రాష్ట్ర కౌన్సిలర్స్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు, అందరూ ఈ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేసినారు.

## బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)
బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను క్షేత్రస్థాయిలో అవగాహన కలగజేయడం ద్వారా మాత్రమే నిర్మూలించగలమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీ షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈరోజు 27.12.25 ఒంగోలు పట్టణంలోని బొమ్మరిల్లు స్వఛరేద సేవా సంస్థ లో నిర్వహించిన కార్యక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారు సూచనల మేరకు నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమములో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల న్యాయ సేవాధికారి కమిటీల మరియు జిల్లా న్యాయ సేవ అధిక సంస్థ ద్వారా అవగాహన కలుగజేస్తున్నామని మరి ముఖ్యంగా బాల్య వివాహాలు ప్రకాశం జిల్లాలోని ఎక్కువగా జరగటం ఎంతో విచారించదగిన పరిణామం అని వీటిని నిర్మూలించడానికి ప్రభుత్వ రంగంలోని అన్ని సంస్థలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. బాల్యవివాహాలు చేసిన తల్లిదండ్రులు, మత పెద్దలు, వివాహానికి సహకరించిన బంధువులు ప్రతి ఒక్కరు శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లు సంస్థ నిర్వాహకులు ఖాసిం పాల్గొన్నారు.

# అధిక లోడ్ వాహనాలు టార్పాలిన్ పట్టలు కప్పాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)
జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు శనివారం మధ్యాహ్నం ఉప రవాణా కమిషనర్ చాంబర్ నందు ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల , మైన్స్ డిడి టి రాజశేఖర్ ఆధ్వర్యంలో సంయుక్తంగా టిప్పర్, లారీ, ట్రాలీ, క్రషర్ యజమానులతో అధిక బరువుతో వెళుతున్న వాహనాలను అరికట్టేందుకు సమావేశం నిర్వహించారు. చీమకుర్తి, రామతీర్థం, మర్రిచెట్లపాలెం తదితర ప్రాంతాల నుండి అధిక బరువుతో భారీ వాహనాలలో గ్రానైట్, కంకర, బండ రాళ్లు అధిక బరువుతో తోలటం వలన రహదారులు పాడవుతున్నాయని, రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలని, వాహనాలు లోడుతో ఉన్నప్పుడు టార్పాలిన్ పట్టలను కచ్చితంగా కట్టాలని ఆదేశాలు జారీ చేయబడినవి. అలా లేనియెడల వెంటనే కేసులు నమోదు చేసి వాహనములను సీజ్ చేయబడును అని వారికి హెచ్చరికలు జారీ చేయడమైనది. నియమ నిబంధనలను ఉల్లంఘించి ఓవర్ లోడ్ తో గ్రానైట్, కంకర, హిల్ రాక్స్,u మినరల్స్ ఏదైనా తోలిన యెడల ఖచ్చితమైన చర్యలు, కఠినమైన చర్యలు తీసుకోనబడునని వారికి తెలిపారు. అందుకు వారు నియమ నిబంధనలను పాటిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో ఓవర్ లోడ్ వేయమని టార్పాలిన్ పట్టలను వాహనము నడుపునప్పుడు ఖచ్చితంగా కడతామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మైన్స్ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ బాబు, టి. రాజా నాయుడు రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కే. రామచంద్ర రావు, ఎల్. సురేంద్ర, ప్రసాద్, ఎన్ జగదీష్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)
సిఐటియు అఖిలభారతం 18వ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా ప్రచార జాత ఒంగోలు నగరంలో రావడం జరిగింది. స్థానిక ఒంగోలు కర్నూల్ రోడ్ బైపాస్ బిల్డింగ్ వర్కర్స్ కార్మికుల మెట్టు వద్ద ప్రచార జాత ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిఐటియ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు 18వ మహాసభలుడిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో జరుగుతున్నాయి. మహాసభలో ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేబర్ కోర్ రద్దు పై, రైతన్న నల్ల చట్టాల్లో ఆపాలని , ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని, పరిశ్రమలు, పారిశ్రమంలో కార్మిక చట్టాల్లో అవలంబించాలని .స్కీం వర్కర్స్ కి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని. ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర సమస్యలపై ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయి, ఈ మహాసభలు జయప్రదం ఉద్యోగులు కార్మికులు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. బిల్డింగ్ కార్మికులు, విద్యుత్ ముఠా కార్మికులు, ఒంగోలు డిపో ఉద్యోగులు, కార్మికులు, ఆటో రవాణా యూనియన్ కార్మికులు, సివిల్ సప్లై ముఠా కార్మికులు, రిమ్స్ పారిశుద్ధ్యం కార్మికులు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు పని ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయం వద్దకు ప్రచార జాత చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, పీ కల్పన, సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ కన్వీనర్ టి మహేష్ నగర నాయకులు బి వి రావు దామా శ్రీనివాసులు, జి రమేష్ తంబి శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసరావు ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎస్ డి హుస్సేన్, ఆటో యూనియన్ నగర నాయకులు ఎస్‌కె హుస్సేన్, ఎండి బేక్, కొండారెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు అయ్యప్పరెడ్డి, ఒంగోలు డిపో కార్యదర్శి యు హరిబాబు, శ్రీనివాసరావు, ఏడుకొండలు, సప్లై ముఠా నాయకులు కే గోపి, ఎం వెంకట్రావు, సంజీవరావు, చంద్ర, మోహన్‌రావు, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు టి విజయమ్మ, జి నరసింహ, యు రత్నకుమారి, ఆర్ రాములు, కే మోహన్‌రావు, సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళశాలలను ప్రభుత్వం పీపీపీ మోడ్‌లోనే నిర్వహిస్తుంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)
**రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల** నిర్వహణ పీపీపీ మోడ్‌లో ప్రభుత్వమే నిర్వహిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాలులో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడారు. పీపీపీ కింద వచ్చే వారిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోన్లు చేసి బెదిరించడాన్ని మంత్రి ఖండించారు. జగన్ ఎన్ని పిచ్చి, పిచ్చి వేషాలు వేసినా పీపీపీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిన విషయాన్ని మంత్రి స్వామి గుర్తు చేశారు.

## వెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి



అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే, పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## నేను ట్రెండ్ ఫాలో అవ్వను... ట్రెండ్ సెట్ చేస్తా....!!





## చిల్లకర్ర ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 27)
మండలంలోని చెరుకూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల 787 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిల్ల కర్ర ట్రాక్టర్లలో తాసిల్దార్ వి పుల్లారావు శనివారం స్వాధీనం చేసుకున్నారు. పుల్లారావు తనిఖీ చేసి ఆ ట్రాక్టర్లను తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

# దేశం మాలల పై అగ్రకుల పచ్చ చొక్కాల దాడి



**మాజీ జెడ్పిటిసి వివరం గోవిందుపై దాడి చేసి,**
**సర్పంచ్ మేడికొండ చెన్నమ్మను అవమానించిన ఘటనల్లో**
**దేశం నిందితులను అరెస్టు చేయాలి**
**బాధితులతో కలసి ఒంగోలు డీఎస్పీకి ఫిర్యాదు చేసిన**
**దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)**

తెలుగుదేశం పార్టీలో అగ్రకుల భూస్వాములకు తారతమ్య భేదం లేదని, పార్టీలోని మాలలపైనే దాడులకు, కుల దూషణకు తెగబడ్డారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, టిడిపి మాలలపై, టిడిపి అగ్రకులాల దాడులు చూస్తుంటే, పాము తన పిల్లల్ని చంపుకుతిన్న సామెత గుర్తుకు వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన ఎన్.టి.రామారావు కూతురు పురందరేశ్వరి కూడా పార్టీలు మారిందని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, జెడ్పిటిసిగా, ఎంపీపీగా 40 ఏళ్ళుగా పార్టీ మారకుండా టిడిపిలోనే ఉన్న వివరం గోవిందుపై దాడి చేసిన నిందితున్ని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నందుకు గోవిందు తండ్రికి, పిన తండ్రికి ప్రభుత్వం పేర్నమెట్టలో చెరో 78 సెంట్ల వ్యవసాయ భూమి ఇచ్చిందన్నారు. ఈ భూమిపై కన్నేసిన ఈదర విష్ణువర్ధన్ చౌదరి, ఎకరా 56 సెంట్లు భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనేక కుట్రలు చేశాడన్నారు. పోలీస్ స్టేషన్లో, రెవెన్యూ అధికారుల వద్ద పంచాయతీ జరిగిందని, ఈ భూమి గోవిందు కుటుంబానిదే అని నిర్ధారణ అయిందన్నారు. అయినా మంకు పట్టు వీడని విష్ణువర్ధన్ చౌదరి డిసెంబర్ 12న పొలంలో పని చేసుకుంటున్న గోవిందు, అతని కుమారుడు సాయిపై దాడి చేశారన్నారు. ఒంగోలు తాలూకా పోలీసులు క్రైమ్ నెంబర్: 783/25 గా సాధారణ ఎస్సీ ఎస్టీ కేసు మాత్రమే నమోదు చేశారని, ల్యాండ్ గ్రాబింగ్ సెక్షన్ వేయలేదన్నారు. పైగా గోవిందే తనని కొట్టాడని నిందితుడు విష్ణువర్ధన్ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. వివరం గోవిందు భూమిలో ఏమి హక్కు ఉందని, ఏమి పని ఉందని విష్ణువర్ధన్ చౌదరి ఆ భూమిలోకి వెళ్ళాడో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. అలాగే, నాగులుప్పలపాడు మండలం చీర్వానుప్పలపాడు గ్రామ టీడీపీ సర్పంచ్ మేడికొండ చెన్నమ్మను, ఆమె కుమారుడు మురళిని అగ్రహారం గ్రామానికి చెందిన కమ్మ కులస్తులు జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్ లు బహిరంగంగా అవినీతి ఆరోపణలు చేయడంతో పాటు, కుల దూషణకు పాల్పడ్డారన్నారు. అగ్రహారంలోని వాటర్ ప్లాంట్ నిర్వహించే బాధ్యతను తాను చెప్పిన వ్యక్తికి ఇవ్వలేదని కారణంతో, జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్ మాల సర్పంచ్ మేడికొండ చెన్నమ్మపై అవినీతి ఆరోపణలు చేసి ఆమె పరువు మర్యాదలకు భంగం కలిగించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాలో పోస్టులు పెడితేనే వారి పరువు పోయిందని, అరెస్టులు చేస్తున్న పోలీసులు, మాల కులానికి చెందిన టిడిపి సర్పంచ్ మేడికొండ చెన్నమ్మ పరువు మర్యాదలకు భంగం కలిగితే మాత్రం ఇంతవరకు కనీసం కేసు కూడా నమోదు చేయలేదన్నారు. పరువు మర్యాదలు పవన్ కళ్యాణ్ కు చంద్రబాబుకేనా, మాల కులస్తులకు ఉండవా అని నాగేంద్ర సూటిగా ప్రశ్నించారు. సంతనూతలపాడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలోనే టీడీపీ మాల నాయకులపై దాడులు, అవమానాలు జరుగుతుంటే, పోలీసులు ప్రేక్షకుల్లా ఉండటం సరికాదన్నారు. అనంతరం నీలం నాగేంద్రరావు బాధితులైన వివరం గోవిందు, మేడికొండ మురళి మరియు వారి బంధువులు, అనుచరులతో కలిసి డీఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఉన్న డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానాతో మాట్లాడారు. ఈదర విష్ణువర్ధన్ చౌదరి, జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్ లను అరెస్టు చేయాలని, వివరం గోవిందుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని, ఈదర విష్ణువర్ధన్ చౌదరి కేసులో ల్యాండ్ గ్రాబింగ్ సెక్షన్ వేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ అప్పారావు, పలతోటి ఆంజనేయులు, కాటుకూరి డేవిడ్, కందుల కృష్ణ బాబు, పట్రా బంగారం తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**29న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**
**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పి రాజబాబు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 29వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# జనవరి 10, 11 తేదీల్లో జరగనున్న పివిఆర్ హై స్కూల్ శతాబ్ది ఉత్సవాలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)**

ఒంగోలులోని పీవీఆర్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. జనవరి 10, 11 తేదీల్లో జరగనున్న శతాబ్ది ఉత్సవాల వివరాలను పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుడు బోడపాటి వెంకటసుబ్బారావు, కార్యదర్శి ఆరిగ వీరప్రతాప్ వెల్లడించారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి సహకారంతో శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల్లో పీవీఆర్ హై స్కూల్ కు సంబంధించి పోస్టల్ స్టాంపు విడుదల చేయడం జరుగుతుందన్నారు. పివిఆర్ హై స్కూల్ లో చదివి దేశ, విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను కూడా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. పివిఆర్ లో చదివిన ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. మీడియా సమావేశంలో కమిటీ ప్రతినిధులు ఓరుగంటి నరసింహశాస్త్రి, గడియారం సుబ్బయ్యశర్మ, బొమ్మిశెట్టి కిషోర్, కాటా ఆంజనేయులు, అక్కరాజు రామకృష్ణ, పుచ్చకాయల గోవర్ధన్ రెడ్డి, మద్దులూరి శ్రీనివాసులు, మారెళ్ళ సుబ్బారావు, చిట్టెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ రహంతుల్లా



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 27)**

మండలంలోని భోగనంపాడు గ్రామానికి చెందిన షేక్ రహంతుల్లాకు శనివారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడగా నియమితులయ్యారు. రహంతుల్లా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తనకు ఈ పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తెలుగుదేశంపార్టీ బలోపేతానికి తన వంతుగా నిత్యం కృషి చేస్తానని తెలిపారు. రాహంతుల్లాకు మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైనందుకు మండల టిడిపి నాయకుడు అనుమోలు సాంబశివరావు, మండల నాయకులు మండవ మురళీమోహన్, కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# తూతు మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 27)**


స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు చాలామంది గైర్హాజరయ్యారు. సమావేశంలో ఎంపీపీ మాధవరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి పార్టీ లకు అతీతంగా అందాలని తెలిపారు. వ్యవసాయ అధికారికి రాయితీకి సంబంధించిన వాటిని రైతులకు తెలపాలని ఎంపీపీ సూచించారు. కే అగ్రహారం నుంచి మాలకొండకు ప్రతి శనివారం బస్సు సౌకర్యం కల్పించాలని కొత్తపాలెం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి సభలో కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, చెరుకూరు పిఎసిఎస్ అధ్యక్షుడు వి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# జిఎఫ్ఎల్ఎన్ ప్రణాళికల పరిశీలన




**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 27)**

గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా కంభం మండలంలోని దర్గా గ్రామంలో నిర్వహిస్తున్న 75 రోజుల జి ఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికలను ఎంఈవో అబ్దుల్ సత్తార్ శనివారం పరిశీలించారు. ప్రాథమిక దశలో పఠన గణన నైపుణ్యాలకు



ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. తరగతి వారీగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. రోజు వారీ ప్రణాళికల ద్వారా విద్యార్థుల స్థాయిలను అంచనావేస్తూ, జిఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికల ఫలితాలను రికార్డులో నమోదు చేయాలన్నారు. జిఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యార్థుల అభ్యసన స్థాయి ఆధారంగా స్కై, మౌంటైన్, స్ట్రీమ్ లెవెల్‌గా గుర్తించి 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్ పూర్తి అయ్యేనాటికి 100 శాతం విద్యార్థులు స్కై లెవెల్లో ఉండేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ప్రారంభ దశలో మౌంటైన్, స్ట్రీమ్ స్థాయి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏఒక్క విద్యార్థి స్ట్రీమ్‌లో ఉండకూడదని సూచించారు. అనంతరం పాఠశాలలో కిచెన్ గార్డెన్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ భవనాలు 2026 జనవరి చివరకల్లా పూర్తి చేయాలి

ఈకెవైసి పెండింగ్ లేకుండా చూడాలి
పదవీ విరమణ చేసే చివరి రోజు వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి
నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
తల్లికి వందనం వంద శాతం పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 27)

పురోగతిలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలు భవనాలు2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ మినీ విసిహాల్ నందు గ్రామ, వార్డు సచివాలయ భవనాల నిర్మాణాల పనులు మరియు ఈకెవైసి, ఏపి సేవ పేమెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి బాల బాలికలు, టీచర్లు పాఠశాలలకు హాజరు, యంఈఓలు పాఠశాల తనిఖీ, యంబియు, మధ్యాహ్నం భోజనం, తల్లికి వందనం, వివిధ అంశాలపై యంపిడిఓలు, 1,2 యం ఈఓలు గ్రామ వార్డు సచివాలయాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతి లో ఉన్న గ్రామ,వార్డు సచివాలయాలు భవనాల నిర్మాణాల పనులు 2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కె వై సి,ఏ పి సేవ పేమెంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పదవీ విరమణ చేసే చివరి రోజు వరకు కూడా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతంగా కష్టపడి నిర్వహించాలన్నారు. టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేయాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని,ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి వంద శాతం పూర్తి చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు, వ్యక్తిగత కారణాలవల్ల చేయవలసిన పనుల చేయకుండా పెండింగ్ లో పెట్టితే అలాంటి వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి డియల్‌డిఓ విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, డిప్యూటీ డిఈఓలు, పంచాయతీ రాజ్ ఈఈ, తదితరులు పాల్గొన్నారు.






## వార్షిక కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

ఒంగోలు ప్రసన్న చెన్న కేశవ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా శనివారం రాత్రి జరిగిన స్వామి వారి గరుడ సేవ ఉత్సవంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో వేంచేసిన ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి ఆర్ శివ శంకర్, వేమా శ్రీహరి, ఆలయ అర్చకులు పరాంకుశం రామ నాధా చార్యులు, ఏ శ్రీధర్, తదితరులు శిద్దా రాఘవరావు దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్ర పటం బహుకరించారు.









## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం


### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు - ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 27)

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 65 అర్జీలు వచ్చాయి. వినుకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో పింఛన్లు, విద్యుత్, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.







## జిల్లా స్థాయి కెరియర్ ఎక్స్‌పో పాల్గొన్న విద్యార్థులు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

స్థానిక ఒంగోలు పట్టణం నందు గల సెయింట్ జేవీఆర్ స్కూల్లో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ , జీసీడీవో హేమలత ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కెరియర్ ఎక్స్పో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వర రావు, ఒంగోలు మండల విద్యాశాఖాధికారి కిషోర్ హాజరు అయ్యారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని 38 మండలాల నుండి ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఎక్స్‌పోలో పాల్గొన్నారు. కెరియర్ పరంగా వొకేషనల్ పరంగా, డ్రాయింగ్ పరంగా తగు బహుమతులు గెలుచుకునీ, భవిష్యత్ కార్యాచరణను ఎంచు కున్నారు. విద్యార్థులు మొదటి రెండవ, మూడవ బహుమతులు గెలుచుకుని ఆనందంగా తిరుగు ప్రయాణం అయ్యారు.

## 5వ డివిజన్‌లో పర్యటించిన ఒంగోలు నగర కమిటీ నాయకులు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాలతో శనివారం ఉదయం ఒంగోలు నగరంలోని 5వ డివిజన్‌ని సందర్శించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ పర్యటనలో టిడిపి నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, నగర ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, ఉపాధ్యక్షుడు గుమ్మళ్ళ సుబ్బారావు, నగర కమిటీ సభ్యులు బచ్చునబోయిన శ్రీను, యాలటూరి రవి, క్లస్టర్ కన్వీనర్స్ దాచర్ల రమణయ్య, పల్లపోతు వెంకటేశ్వర్లు, క్లస్టర్ కో కన్వీనర్ గోళ్ళ వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్స్, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి విముక్తి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 27)

యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇండియన్ యోగా ఫెడరేషన్, ఏపీ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లెల్లమూడి గ్రామం జిల్లెల్లమూడి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటుచేసిన 44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. యోగాసనాల పోటీల ప్రారంభ సూచికగా జ్యోతి వెలిగించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా రూపొందించిన సావనీర్ ను కలెక్టర్ విడుదల చేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన యోగా మన దేశానిదే కావడం మనకు గర్వకారణం అన్నారు. ధ్యానంతో మనసు నెమ్మదిగా ఉంటుందన్నారు. అలాగే మన శరీరం శక్తిని పునరుద్ధరించుకుంటుందని తెలిపారు. మానసికస్థైర్యం, వ్యక్తిత్వం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యమన్నారు. సాధారణ జీవనం ప్రశాంతంగా సాగడానికి యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. గడిచిన పదహారేళ్లుగా యోగాసనాలు చేయడమే నా ఆరోగ్యానికి రహస్యమన్నారు. ఇటీవల సంభవించిన తుపాను సమయంలో జిల్లాకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంలో నిద్రాహారాలు మాని క్షేత్ర పరిశీలన, ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలతో ఎంతో ఒత్తిడికి గురయ్యానన్నారు. ఆ సమయంలో యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి సున్నితంగా బయటికి వచ్చానని తన అనుభవాలను చెప్పుకొచ్చారు.



క్రీడల్లోనూ వెళ్లడానికి ఎంతో బాగుందన్నారు. యోగాతో వెన్నెముక బలం పొందుతుందని మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులన్నీ తొలగిపోతాయని వివరించారు. యోగాతో నూతన వస్తుందన్నారు. యువతకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పలు సూచనలు చేశారు. జాతీయస్థాయి పోటీలకు 16 రాష్ట్రాల నుంచి 617 మంది పాల్గొనడం అభినందనీయం అన్నారు. జాతీయస్థాయి పోటీలు బాపట్ల జిల్లాలో జరగడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఏపీ యోగ అసోసియేషన్ ఛైర్మన్ వై హరినాథరెడ్డి, ఇండియా యోగ అసోసియేషన్ ఛైర్మన్ బిజీ పురోహిత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మృణాల్ చక్రవర్తి, కె కృష్ణదేవరాయలు, అల్లాడి రవికుమార్, కె గౌడ, విశ్వజనని పరిషత్ ఛైర్మన్ దినకర్, రామకృష్ణారావు బివిఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 27)

గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, వారి సతీమణి పూర్వపు ప్రకాశం జిల్లా కలెక్టర్ సూజాత శర్మ శనివారం మార్కాపురం పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పీ గెస్ట్ హౌస్ నందు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా త్వరలో నూతన జిల్లాలో శాంతిభద్రతల వ్యవహారాలు ఇతరత్రా విషయాలు వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 4న జరిగే అఖిల భారత మహాసభను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 27)

సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు డిసెంబర్31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్నా సందర్భంలో నాలుగవ తేదీన జరుగుతున్న బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా ప్రచారజాత కంభం పట్టణానికి చేరుకున్నది.జాతకు బిల్డింగ్ వర్కర్స్,ఆటో, ముఠా పలకరిక్ష కార్మికులు స్వాగతం పలికారు.ఈ జాతా ఉద్దేశించి సి ఐ టి యు కంభం మండల కన్వీనర్ ఎస్.కె అన్వర్ అధ్యక్షత వహించారు. జాతర ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ మాట్లాడుతూ కార్మికులకు నష్టపరిచే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈపాటికి ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు జరపాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిం చే విధానాలను ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆటో కార్మికుల నష్టపరిచే జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు జరపాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని 8 గంటల పని దినాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నంలో జరగబోయే ఆల్ ఇండియా 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.రోశయ్య,షేక్ నాసర్ వలి,సయ్యద్. కొత్తూర్ ఎస్.కె రెహమాన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ మస్తాన్వలి, కుద్దూస్, ఖాదర్ బాషా, సత్తార్, కమిటీ సభ్యులు, ముఠా పలకరీక్ష నాయకులు పాల్గొని జయప్రదం చేశారు.



# ప్రతి సర్వే దగ్గరికి వెళ్లి పంటను నమోదు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 27)

మండల కేంద్రమైన పొన్నలూరులో రబీ 2025 లో సాగుచేసిన పంటలకు డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా చేసే ఈ పంట నమోదును ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సర్వే నెంబర్ వద్దకు వెళ్లి ఈ పంట నమోదు చేయవలసిందిగా తెలిపారు. రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేయాలని సూచించారు. రైతులకు అన్ని గ్రామాలలో రైతు సేవా కేంద్రాలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి రాము, ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ, సుధీరు గ్రామ వ్యవసాయ సహాయకులు టీవీ నారాయణ ,మందాకిని రైతులు పాల్గొన్నారు.

# వైపాలెం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిని కలిసిన వైపాలెం

## టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)

యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిని నియోజకవర్గ పరిశీలకులు, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు ,యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పుల్లలచెరువు టీడీపీ మండల అధ్యక్షులు పోట్ల గోవిందు, దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు, మండల టీడీపీ నాయకులు శనగ నారాయణరెడ్డి, బోగోలు సుబ్బారెడ్డి (రెంటపల్లి), తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 27)

ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈవీఎం గోదాముల త్రైమాసిక పరిశీలనలో భాగంగా కలెక్టర్ శనివారం స్థానిక ఈవీఎం గోదాములను పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాములను తెరిచి ఈవీఎం యంత్రాలు, వివి పాట్స్‌ను ఆయన పరిశీలించారు. గోదాములకు వేసిన తాళాలు, భద్రత, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. ఈవీఎం గోదాముల భద్రతపై ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. విధులలో ఉన్న పోలీసుల కొరకు గోదాముకు వెలుపలవైపు గదిని, మరుగుదొడ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్నికల విభాగం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం 132/33 కేవీ సబ్‌స్టేషన్ మరమత్తులు

### నేడు పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)

యర్రగొండపాలెంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమత్తుల పనుల కారణంగా ఆదివారం పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల పత్రికా విలేకరులకు, విద్యుత్ వినియోగదారులకు, గ్రామ ప్రజలకు విద్యుత్‌శాఖ విజ్ఞప్తి చేసింది. వివరాల ప్రకారం కొలుకుల, వీరబద్రాపురం, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు రేపు ఉదయం 7.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అలాగే పుల్లలచెరువు మండలంలోని 33 కేవీ చాపలమడుగు లైన్ పరిధిలో ఉన్న కవలకుంట్ల, మర్రివేముల సబ్‌స్టేషన్లకు మధ్యాహ్నం 1.30 గంటల నుండి 5.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.30 గంటల వరకు యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోతుందని అధికారులు వెల్లడించారు. మరమత్తుల పనులు ప్రజల భద్రత దృష్ట్యా చేపడుతున్నందున, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని యర్రగొండపాలెం విద్యుత్‌శాఖ అధికారులు కోరారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు పాస్టర్లకు 12 నెలల వేతనం ఒక్కొక్కరికి రూ.60 వేలు అకౌంట్‌కు జమ చేసినందుకు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో పాస్టర్లు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్లర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పాస్టర్లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పాస్టర్లు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం పట్టణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 27)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎసి గ్యాస్ పేలి కాలిన ఇళ్లు













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

నగరంలోని అన్నవరపాడు నాలుగో లైన్‌లో ఉన్న పొదిలి శ్రీనివాసరావు ఇంట్లో శనివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఒక్క సారిగా ఏసీ గ్యాస్ పేలి ఇంట్లో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు స్థానిక టిడిపి లీడర్ యాలటూరి రవి, ఐటిడి పి ప్రధాన కార్యదర్శి జగదీష్‌కి సమాచారం తెలియజేశారు. వెంటనే అప్రమత్తమయిన వారు ఫైర్ ఇంజన్‌కి ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సంఘటన స్థలానికి టూ టౌన్ ఎస్ఐ పున్నారావు వచ్చి పరిశీలించారు. ఇంట్లో ఉన్న వారికి ఎటువంటి అపాయం జరగలేదు. సంఘటన జరిగిన వెంటనే అన్నవరప్పాడు ఏరియాకు విద్యుత్ సౌకర్యం నిలిపివేశారు.

# జిల్లా పంచాయతీ అధికారి రివ్యూ సమావేశం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 27)

ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులతో స్వామిత్వ ఫేజ్ 2, 3 జల సురక్ష మాసం క్యాంపెయిన్, ఇంటి పన్నుల వసూలు, నాన్ టాక్స్ ఎంట్రీ, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ (26.12.2025 నుంచి 04.01.2026 వరకు), చెత్త సేకరణ లో వన్ బిన్ వన్ బ్యాగ్ సిస్టం, క్లాప్ మిత్ర రెమ్యూనరేషన్ డిసెంబర్ 2025 వరకు చెల్లింపు, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో రోజువారి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు సమయానుసారంగా నిర్వహించాలి. డోర్-టు-డోర్ గార్బేజ్ కలెక్షన్ నాణ్యతను మెరుగుపరచాలి. స్వామిత్వ మ్యాపింగ్ డేటా అప్డేట్‌లు ఖచ్చితంగా పూర్తి చేయాలి. చెత్తకుప్పలు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై ఉండకూడదు. వెంటనే క్లియర్ చేయాలి. రోడ్ల వెంబడి ఎక్కడ పశువుల పేడ దెబ్బలు ఉండకూడదు రైతుతో ఒప్పందం కుదుర్చుకొని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి ( 50:50 రేషియోలో)తరలించాలి. స్వర్ణ పంచాయతీ వెబ్ పోర్టల్ ద్వారా ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హరిత రాయబారులకు అనగా క్లాప్ మిత్రులకి జీతాలు ఎప్పటికప్పుడు చెల్లించాలి. ఐవిఆర్ఎస్ శానిటేషన్ పాజిటివ్ నందు 100% వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అందరు పీడీవోలు తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అందరూ అధికారులు సూచనలను కచ్చితంగా పాటించి, గ్రామాలలో శుభ్రతను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రంగ సుబ్బారాయుడు, డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# మైన్ డైమండ్ షో

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 27)

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఒంగోలు షోరూంలో "మైన్ డైమండ్స్ షో"ని శనివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా షోరూం మేనేజర్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ ఒంగోలు షోరూంలో ప్రత్యేక్ష వజ్రాభరణాల ప్రదర్శనను నగర మేయర్ గంగాడ సుజాత, ఉపాస్ హాస్పిటల్ డాక్టర్ రాధా ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు,







వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ , డైమండ్స్ ఒంగోలు షోరూంలో డిసెంబర్ 27 నుండి 31 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చున్నారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. ఈ ప్రదర్శనలో మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రత్యేకమైన ఆఫర్లను సైతం అందిస్తోంది. డైమండ్ విలువపై 30% వరకు తగ్గింపు, అన్ని బంగారు, అన్ కట్ , రత్నాభరణాల తరుగు చార్జీల 30% వరకు తగ్గింపు, ఈ ఆఫర్ 18 జనవరి 2026 తేదీ వరకు మాత్రమే,వినియోగదారులు పొందవచ్చు. నియమ, నిబంధనలు వర్తిస్తాయన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com